Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
6-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 23

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## చట్టం కాంగ్రెస్ చుట్టమా?

### హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది.

- మిగతా 2వ పేజీలో

## ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

### అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత

- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్దిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు.

- మిగతా 2వ పేజీలో

## ధాన్యం కొనుగోలులు సాఫీగా సాగాలి

- ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
- నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు
- ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం

2లో





## అల్లు అర్జున్‌పై కేసు

- ఆయన భద్రతాసిబ్బందితోపాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపైనా!
- మహిళ మృతి నేపథ్యంలో..
- బీఎన్ఎస్‌లోని నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద నమోదు
- అల్లు అర్జున్ వస్తున్నట్టు యాజమాన్యం సమాచారం ఇవ్వలేదు: పోలీసులు
- నేరం రుజువైతే పదేళ్లదాకా జైలు!

చిక్కడపల్లి/కవాడిగూడ, డిసెంబరు 5: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన నేపథ్యంలో..

2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం



**ముంబై, (క్రైమ్ మిర్రర్):** ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

- సీఏపీఎఫ్ బలగాల్లో లక్షకుపైగా ఉద్యోగాలు
- యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా నియామకాలు
- ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు సత్వర చర్యలు
- రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ వెల్లడి

2లో

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

### ప్రజలకు చట్టాలంటే భయం లేదు..

- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన





# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో%ౌ% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%ౌ% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%ౌ% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

## చట్టం కాంగ్రెస్ చుట్టమా?

(మొదటి పేజీ తరువాయి)

పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ?రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## కేంద్ర సాయుధ బలగాల్లో భారీగా ఉద్యోగ ఖాళీలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర సాయుధ బలగాలు, అస్సాం రైఫిల్స్ లో లక్షకు పైనే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. గత ఐదేళ్లలో దాదాపు 71,231 పోస్టులు భర్తీ చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో బుధవారం వెల్లడించారు. ఖాళీగా ఉన్న సీఏపీఎఫ్, ఏఆర్ ఉద్యోగాల్లో చాలా వరకు పదవీ విరమణ, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్త బెటాలియన్ ఏర్పాటు, కొత్త పోస్టులను సృష్టించడం వంటి వాటివల్ల ఏర్పడినట్లు తెలిపారు. విభాగాల వారీగా ఖాళీలు పరిశీలిస్తే.. అక్టోబర్ 30 నాటికి సీఏపీఎఫ్, ఏఆర్‌లో మొత్తంగా 1,00,204 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అందులో అత్యధికంగా సీఆర్‌పీఎఫ్‌లో 33,730 పోస్టులు, సీఐఎస్ఎఫ్‌లో 31,782 పోస్టులు, బీఎస్ఎఫ్‌లో 12,808 పోస్టులు, ఐటీబీపీలో 9,861 పోస్టులు, ఎస్ఎస్‌బీలో 8,646 పోస్టులు, అస్సాం రైఫిల్స్‌లో 3377 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ ద్వారా ఈ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసేందుకు వైద్య పరీక్షలకు సంబంధించి సమయాన్ని తగ్గించడం, కానిస్టేబుల్ జీడీ కోసం షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థుల కటాఫ్ మార్కులను తగ్గించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక కేంద్ర సాయుధ బలగాల్లో పనిచేసే సిబ్బంది శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఏపీఎఫ్ సిబ్బందికి ఏడాదిలో 100 రోజులు వారంతా కుటుంబంతో గడిపేలా మంత్రిత్వశాఖ కృషిచేస్తోందని తెలిపారు. 2020 నుంచి 2024 అక్టోబర్ వరకు 42,797 మంది సీఏపీఎఫ్, ఏఆర్ సిబ్బంది 100 రోజుల సెలవులు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5(ఆర్ఎన్ఎ): రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## అల్లు అర్జున్‌పై కేసు

(మొదటి పేజీ తరువాయి)

సినీ నటుడు అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపైన, అల్లు అర్జున్ సెక్యూరిటీ సిబ్బందిపైనా భారత న్యాయ సంహితలోని సెక్షన్ 105 (హత్య కిందకు రాని ప్రాణనష్టం కేసుల్లో పెట్టే సెక్షన్), 118(1) (ప్రమాదకరంగా వ్యవహరించడం ద్వారా వేరే వ్యక్తులు గాయపడేందుకు కారణం కావడం) వంటి నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు. ఈ తరహా కేసుల్లో నేరం రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల దాకా జైలు శిక్ష పడే అవకాశం ఉంది (గతంలో సల్మాన్‌ఖాన్‌పై పెట్టిన ఐపీసీ 304 సెక్షన్ బీఎన్ఎస్‌లోని సెక్షన్ 105తో సమానం). ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి(39) అనే మహిళ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ తొక్కిసలాటలో మరికొంతమందికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పోలీస్ ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. గురువారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ వస్తున్నట్లు సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని.. హీరో థియేటర్‌లోకి ప్రవేశించడానికి అనువుగా ఉండేలా ప్రత్యేక ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయలేదని డీసీపీ తెలిపారు. అభిమానులను నియంత్రించే ఏర్పాట్లుగానీ.. ముందస్తుగా ప్రత్యేక భద్రతా చర్యలుగానీ తీసుకోలేదని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు భద్రతా సిబ్బందితో థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా సమీపంలోని క్రిస్టల్ హోటల్ నుంచి ఓపెన్ టాప్ కారులో అభివాదం చేసుకుంటూ లోపలికి వచ్చారని.. ఆయన్ను చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు పెద్ద ఎత్తున ఎగబడటం, వందలాది మంది ఒక్కసారిగా చొచ్చుకురావడంతో తొక్కిసలాట జరిగినట్లు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ ఘటనలో మరణించిన రేవతి భర్త భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణ అనంతరం బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా.. రేవతి మృతదేహానికి గురువారం సాయంత్రం పోస్ట్‌మార్టం పూర్తయ్యిందని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు. మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించామని వివరించారు.



## ధాన్యం కొనుగోలులు సాఫీగా సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో ధాన్యం కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలులో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగాఉండే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు 10.59 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు నగదు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. 1.51 లక్షల మంది రైతులకు రూ. 2,331 కోట్ల చెల్లింపులు జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. గతేడాది ఈ సమయానికి.. 5.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10.59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం ఒక రికార్డు అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులోనూ రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వరి కోతలకు ఎక్కువగా యంత్రాలు ఉపయోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ధాన్యం మిల్లులకు రావడంతో రద్దీ ఎక్కువైంది. తేమ శాతంలో గందరగోళం ఏర్పడింది. నిబంధనల ప్రకారం తేమ శాతం 17 అయితే.. దీనికి మరో 5 శాతం కలిపి రైతులకు మద్దతు ధర తగ్గకుండా కొనుగోలు చేయాలని మిల్లర్లను ప్రభుత్వం ఆదేశించింది. రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించింది.ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల కంకిపాడు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ, నగదు చెల్లింపు ప్రక్రియపై రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ అవస్థలను మంత్రికి వివరించారు. మిల్లర్లు, వ్యాపారులు కుమ్మక్కై ధాన్యం ధరను తగ్గిస్తున్నారని వాపోయారు. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. తేమ నెపంతో మద్దతు ధర కంటే మూడు వందల మేర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై ఏపీ ప్రభుత్వం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. వికేంద్రీకరణ విధానంలో రైతు సేవా, ధాన్యం సేకరణ కేంద్రాలు, ఈ- పంట, ఈకేవైసీ ద్వారా కొనుగోళ్లు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.



## జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్ ప్రసాద్‌కి యాక్సిడెంట్

### తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం

### ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జబర్దస్త్ ఫేమ్ ఆటో రామ్‌ప్రసాద్‌కి గురువారం యాక్సిడెంట్ అయ్యింది. షూట్ నిమిత్తం కారులో రామ్‌ప్రసాద్ వెళ్తుండగా.. తుక్కుగూడ వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న కారు సడన్‌గా బ్రేక్ వేయడంతో.. రామ్‌ప్రసాద్ కూడా కారుని సడన్‌గా ఆపాల్సి వచ్చింది. దాంతో వెనుక నుంచి అతని కారుని మరో వాహనం ఢీకొట్టడంతో.. రామ్‌ప్రసాద్ తన కారుతో ముందున్న కారుని ఢీకొట్టాడు. ఈ నేపథ్యంలో.. రామ్‌ప్రసాద్ కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో రామ్‌ప్రసాద్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. అయితే.. అతని కారు బాగా డ్యామేజ్ అయినట్లు తెలుస్తోంది. కారు ప్రమాదం తర్వాత రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేయగా.. సిబ్బంది వచ్చి రామ్‌ప్రసాద్‌కి ప్రథమ చికిత్స అందించారు. ఈ ఘటనకి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరిది తప్పు? అనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.





## ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన

### ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్,డిసెంబర్ 5 (ఆర్ఎన్ఎ): ఇది ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఉట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

### ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

### ఆనాడు రేవంత్ రెడ్డిని చిన్న కేసులో అరెస్ట్ చేశారు

### కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదు

### మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి



మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

**పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..**

**తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

# తప్పులు చేస్తే ఉపేక్షించం

**యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది**

**నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం**

**జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా**

**2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.



## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.

## సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** కొండాపూర్‌లోని బీఆర్ఎస్



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. అనంతరం హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## రజాకార్లను తలపిస్తున్న రేవంత్ పాలన

### లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలన పేరుమీద నయా రజాకార్ల రాజ్యం మళ్లీ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ చూపిస్తున్న జులుం చూస్తే స్పష్టంగా అర్థం అవుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. మీ దుర్మార్గమైన పాలనను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఏడాది కాలంగా మీరు చేస్తున్న దోపిడి చూస్తే ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది.. ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. హరీశ్‌రావును అరెస్టు చేసి భయపెట్టించాలనుకోవడం.. సీఎం మూర?త్వమే. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డితో పాటు మిగతా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.

## ఎడిటోరియల్

# పుష్ప2తో దేశమంతా ఊగిపోతోంది..ఎందుకీ క్రేజ్?



**సి**నిమా అత్యంత ప్రభావవంతమైన మాధ్యమం. ప్రాథమికంగా ఇది వినోద ప్రధానమైనది. కానీ, దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సినిమా అద్దం పడుతుంది. ఒక దేశ సంస్కృతి, ప్రజల జీవన పరిస్థితులకు దర్పణం. కాలానికి అనుగుణంగా, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా సినిమాలు రూపొందుతాయి. అన్ని రంగాల మాదిరిగానే సినీ రంగంలో కూడా జనరేషనల్ షిఫ్ట్ ఉంటుంది. దానిని అందుకున్న వారే విజయవంతమవుతారు. ఇప్పటి వరకు మనం రెండు రకాల సినిమాలను చూశాం. అవి వాస్తవిక చిత్రాలు, కాల్పనిక చిత్రాలు. వీటినే ఆర్ట్ సినిమా, కమర్షియల్ సినిమా అని అంటుంటాం. ఇక, ప్రపంచానికి ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్. కానీ ఇప్పుడు ఆ చిత్ర పరిశ్రమ ప్రతిష్ట మసకబారుతోంది. దానికి కారణం దక్షిణాది సినిమాల ప్రభావం. భారీ తనంలో హిందీ సిని మా తక్కువేమీ కాదు..కానీ ప్రేక్షకులను మెప్పించటంలో విఫలమవుతున్నాయి. ఏడాదికి ఒకటి రెండు మినహా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. కాగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న తెలుగు సినిమా పుష్ప2పై దేశ వ్యాప్తంగా ఊహకందని అంచనాలు నెలకొన్నాయి. దక్షిణాది రాష్ట్రాలే కాదు.. బీహార్ సహా యావత్ ఉత్తర భారతదేశం అల్లు అర్జున్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హిందీ వెర్షన్ అడ్వాన్స్ బుకింగ్‌లో 24 గంటల్లోనే లక్ష టికెట్స్ అమ్ముడయ్యాయంటేనే దీని క్రేజ్ ఏమిటో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే బుకింగ్ ఓపెన్ అయిన గంటలోనే ఫస్ట్‌డే టికెట్స్ మొత్తం అమ్ముడయ్యాయి. ఇలా తెలుగు రాష్ట్రాల్లో నే కాదు సౌత్ నార్త్ ఓవర్సీస్ లో ఏ సెంటర్ చూసినా పుష్ప 2 రికార్డులు ఇపుడు హాట్ టాపిక్. 670 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ అయింది. ఆడియో రైట్స్, డిజిటల్ రైట్స్, ఓటిటి రూపంలో 400 కోట్లు వచ్చినట్టు ఇండస్ట్రీ టాక్. ఇప్పటి వరకు ఏ తెలుగు సినిమా కూడా ఈ రేంజ్ లో బిజినెస్ చేయలేదు . దాదాపు 1060 కోట్ల బిజినెస్ తో సరికొత్త ట్రెండ్‌ని సెట్ చేస్తోంది. సుమారు 12 వేల 500పైగా థియేటర్లలో విడుదలకాబోతంది. ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజే దాదాపు 55 వేల వేల షోస్ పడుతున్న మొట్టమొదటి తెలుగు సినిమా పుష్ప 2 కావడం విశేషం. 80 దేశాల్లో ఆరు భాష ల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఫస్ట్ డే కలెక్షన్ ప్రపంచ వ్యాప్తంగా 250- 270 కోట్లు ఉంటుందని బాక్సాఫీస్ పండితుల అంచనా.

ఈ నెల 5న 'పుష్ప'రాజ్ థియేటర్స్‌లో అడుగుపెడుతున్నాడు. పుష్పతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్ ఆ చిత్రం ద్వారా జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచు కున్నారు. ఆ తరంలో ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, చిరంజీవి, ఈ తరంలో ఏ తెలుగ హీరో ఆ అవార్డు దక్కించుకోలే కపోవటం గమనార్హం. పుష్ప రాజ్ పాత్ర ద్వారా అల్లు అర్జున్‌కు వచ్చిన క్రేజ్ ఇప్పుడు ఈ సినిమాకు ఈ స్థాయిలో రెస్పాన్స్ రావటానికి ఒక కారణం. అలాగే బాలీవుడ్ సినిమాల పట్ల ఉత్తారాది ప్రేక్షకులలో నెలకొన్న స్తబ్ధత మరో కారణం. .నిజానికి ఈ క్రేజ్ ఊహించనిదేమీ కాదు. చేతిలో చిల్లిగవ్వ లేని దశనుంచి వ్యవస్థను శాసించే స్థాయికి ఎదిగే పాత్ర పుష్ప రాజ్ . సహజంగా ఇలాంటి రోల్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకునే హీరోయిక్ అండ్ ఎమోషనల్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. సగటు సినిమా అభిమాని కోరుకునేది ఇదే. ఇలాంటి పాత్రలు..సినిమాలు ఇప్పుడు బాలీవుడ్ లో కరువయ్యాయి. వాటి కోసం ప్రేక్షలు మొహం వాచిపోయి ఉన్నారు. ఈ గ్యాప్ ని దక్షిణాది సినిమా బర్తీ చేస్తోంది. అందుకే భాషా బేధం లేకుండా ఉత్తరాది వారు కూడా వాటిని ఆదరిస్తున్నారు. టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్ వంటి మాస్ హీరోలు యాక్షన్, రొమాన్స్‌తో అలరించినా .. వారి పాత్రల్లో సగటు భారతీయ సినిమా హీరో పడే కష్టాలు, కన్నీళ్లు కనిపించవు. దీనికి భిన్నంగా పుష్పలో అల్లు అర్జున్, కేజీఎఫ్ లో యష్ ధరించిన పాత్రలను చూడవచ్చు. వారు ప్రేక్షకుడిని సరిగ్గా ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. ఆయా పాత్రలు రోజువారీ ప్రేక్షకులు తమను తాము చూసుకునేలా ఉంటాయి. పుష్ప: ది రైజ్‌లో, అల్లు అర్జున్ సెల్ఫ్ మేడ్ క్యారెక్టర్ అటువంటిదే. అతని అక్రమార్జన, తిరుగుబాటు వైఖరి, లోతైన భావోద్వేగం 'రాగ్స్ టు రిచ్స్' ఫార్ములాకు తిరిగి జీవం పోసాయి. పుష్ప 2 దీనిని నెక్ట్స్ లెవెల్‌కు తీసుకువెళుతుందని హామీ ఇచ్చింది.

# 'సీజ్ ద షిప్' -తరువాత ఏం జరిగింది? సీజ్ అయిందా?



**ఏ**పీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ సినిమాటిక్ డైలాగ్ 'సీజ్ ద షిప్..' తెలుగు నాట ఐదు రోజులుగా హల్ చల్ చేస్తోంది. కాకినాడ యాంకరేజీ పోర్టులో బియ్యం తరలింపు కోసం సిద్ధమైన పనామా దేశానికి చెందిన 'స్టెల్లా ఎల్' అనే షిప్‌ను సీజ్ చేయాలంటూ ఉపముఖ్యమంత్రి ఆదేశించిన తర్వాత 'సీజ్ ద షిప్' అనే మాట ట్రెండ్ అయ్యింది. అయితే, స్వయంగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించి నప్పటికీ అధికారులు ఆ షిప్‌ను ఇంకా ఎందుకు సీజ్ చేయలేదు? మరో దేశానికి చెందిన షిప్‌ను సీజ్ చేసే అధికారం రాష్ట్ర అధికారులకు ఉంటుందా? తనకు సంబంధం లేని శాఖలో పవన్ జోక్యం చేసుకున్నారా? అసలు అలా పోర్టులోని నౌకలో తనిఖీలు చేసే అధికారం మంత్రులకు, ప్రజాప్రతి నిధులకు ఉంటుందా? కాకినాడ పోర్టును స్మగ్లింగ్‌కు అడ్డాగా మార్చేశారు . ఇక్కడి నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? తీరప్రాంతంలో అక్రమ రవాణాను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైతే దేశ భద్రతకే ముప్పుగా మారుతుంది. భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు అక్రమంగా దేశంలోకి రావని గ్యారంటీ ఏంటి?' అని అధికారులను ప్రశ్నించిన పవన్ కల్యాణ్.. 'సీజ్ ద షిప్' అని

అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఆ షిప్‌ను సీజ్ చేయడంతో పాటు, ఈ బియ్యం రవాణా వెనుక ఎవరున్నారో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అయితే పవన్ అదేశించినట్టుగా ఏమీ జరగలేదు. ఆయన పర్యటన తర్వాత అధికారులు మిన్నకుండిపోయారు. ఏం చేయాలో తెలియకో లేక నిబంధనల వల్లనో, ఇంకేదైనా కారణం వల్లనో ఏమో గానీ.. షిప్‌ను సీజ్ చేయడం మాట అటుంచి ఆ రేషన్ బియ్యాన్ని కూడా సీజ్ చేయలేకపోయారు. 'ఇంకా షిప్ సీజ్ చేయలేదు. అందులో పీడీఎస్ బియ్యం పట్టుబడటంతో పౌర సరఫరాల శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. కస్టమ్స్ అధికారులతో మాట్లాడుతున్నారు. ఇది కస్టమ్స్ నోట్గి÷డ్ పోర్టు కాబట్టి వాళ్లే నిర్ణయం తీసుకోవాలి' అని కాకినాడ పోర్టు అధికారి ఒకరు తెలిపారు. ఐతే, తీరంలోకి వచ్చి.. ఇక్కడి నిబంధనలను అతిక్రమించిన ఏ షిప్‌నైనా సీజ్ చేసే అధికారం మన పోర్టు అధికారులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అధీనంలోని పోర్టులకు, స్టేట్ పోర్టులకు పోర్టు ఆఫీసర్ బాధ్యులుగా ఉంటారు. కేంద్రం పరిధిలోని పోర్టులకు హార్బర్ మాస్టర్ ఉంటారు. ఇండియన్ పోర్ట్స్1908 యాక్ట్ ప్రకారం.. నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసే ఏ దేశపు షిప్‌నైనా సీజ్ చేసే అధికారం వారికి ఉంటుంది. ఎందుకంటే ఆ షిప్ మన తీరంలో ఉంది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాహనం తెలంగాణలో ప్రమాదానికి కారణమైతే ఎలా కేసు నమోదు చేస్తారో ఇది కూడా అంతే. వాస్తవానికి స్టేట్ పరిధిలోని పోర్టు కాబట్టి మంత్రిగా పవన్ కల్యాణ్ పరిశీలించాలని భావిస్తే ముందస్తు సమాచా రం ఇవ్వాలి. ప్రయర్ నోటీసు ఇవ్వకుండా అలా తనిఖీలు చేసే అధికారం ఎవరికీ లేదు. ఏ పోర్టులోకి అయినా సరే నోటీసు ఇవ్వకుండా వెళ్లడానికి వీల్లేదు. రైట్ ఆఫ్ అడ్మిషన్ అనేది సాధారణంగా ఇస్తారు. కానీ ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఐతే, బియ్యం స్మగ్లింగ్ కిందకు రాదు, ఎగుమతుల కిందకే వస్తుంది. ప్రభుత్వ అనుమతి వచ్చే వరకూ ఆ షిప్‌ను పంపొద్దు. కాగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం మధ్యాహ్నం భేటీ అయిన తర్వాత ప్రభుత్వం నుంచి ఓ

ప్రకటన వెలువడింది.కాకినాడ పోర్టుకు ఐపీఎస్ కేడర్ స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంత్రులు అచ్చెన్నాయు డు, సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సోమవారం జరిగిన సమీక్షలో నిర్ణయించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. పోర్టులో ఉన్న ఆ షిప్‌ను ప్రభుత్వం అనుమతి వచ్చే వరకు పంపొద్దని ఆదేశాలిచ్చినట్టు స్పష్టం చేసింది. 019లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కాకినాడ పోర్టులో 41.12 శాతం వాటాను అరబిందో సంస్థకు కట్టబెట్టారని, ఆ తర్వాతే అక్కడి నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతులు భారీగా పెరిగాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోని చివరి మూడేళ్లలో కాకినాడ పోర్టు నుంచి రూ.48,537 కోట్ల విలువైన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేశారని మంత్రి చెప్పారు. 'కాకినాడ పోర్టు మీదే కూటమి ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దానికి కారణం ఉంది. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. అక్కడ ఏం జరుగుతోందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పకడ్బందీగా వ్యూహం రచించి ఆఫ్రికన్ దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెట్టారు. మన రాష్ట్రంలో గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగితే... ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ఒక్క కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి అయిన బియ్యం విలువే రూ. 48,537 కోట్లు అంటే బియ్యం మాఫియా ఏ విధంగా రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ కంపెనీ నుంచి అరబిందో రియాల్టీకి 41.12 శాతం వాటా బదిలీ అయ్యింది. అరబిందో కంపెనీ పోర్టు టేకోవర్ చేసిన తరువాత ఊహించని తీరిలో 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశారంటే ఏ మేరకు దందా జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని మనోహర్ అన్నారు.

# 80 శాతం పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే

న్యూఢిల్లీ: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ - సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80-90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐటి ముంబయి, ఐఐటి ఖరగ్‌పూర్‌లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80-90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్‌సి, ఒక శాతం ఎస్‌టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు.

# ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేపేద్దాం

**బా**ల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరా లు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. ఃాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న



పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది.

దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదం డ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

# దుర్గా నగర్ చౌరస్తా లో సిగ్నల్ సమయాన్ని క్రమబద్ధీకరించండి

## బిజెపి నాయకులు నవారు మురళీధర్ రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): దుర్గా నగర్ చౌరస్తా లో ఆరామ్‌ఘర్ వైపు యూ టర్న్ తీసుకుంటున్నప్పుడు  సిగ్నల్ సమయాన్ని పెంచాలని బీజేపీ నాయకులు నవారు మురళీధర్ రెడ్డి ట్రాఫిక్ పోలీస్ అధికారులను కోరారు. ఈ మేరకు రాజేంద్ర నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అయితే ట్రాఫిక్ లైట్లలో సెకన్ల గణన ప్రదర్శన లేకపోవడంతో వాహనదారులు ఇష్టాను సారంగా ప్రయాణించడం తరచుగా ఈ చౌరస్తా లో ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయని వివరించారు. కొందరు వాహనదారులు రెడ్ సిగ్నల్ పడినా వెలుతుండటం గ్రీన్ సిగ్నల్ వైపు వెళ్ళేవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా బాబుల్ రెడ్డి నగర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వైపు (యూ టర్న్ ) వెళ్లే వారికి సిగ్నల్ సంఖ్య లేక పోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య లను తమరు పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్, వామహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.





## సన్‌సిటిలో శ్రీ రాఘవేంద్ర ఉడిపి హెూటల్‌ను ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్):వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తే వారి మన్ననలు పొందవచ్చునని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్‌సిటీలో రాఘవేంద్ర ఉడిపి హెూటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జైపాల్‌రెడ్డి హాజరై రిబ్బెన్ కట్ చేసి హెూటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, గంగిడి ఓంప్రకాష్‌రెడ్డి, రాంబాబు తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి ఆడియో పాటలు ఆవిష్కరించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్జి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): అయ్యప్ప స్వామిపై ఉన్న భక్తిని చాటుకునేందుకు ఆడియో పాటలు రూపొందించడం అభినందనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్జి మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నర్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డి ప్రొడ్యూసర్ ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో జేడిఎల్ఎస్ బ్రదర్స్ అండ్ ఆరాధ్య ప్రొడక్షన్స్‌లో నిర్వహించి అయ్యప్ప స్వామి ఆడియో పాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్జి మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వాములు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరోకసారి యూనిట్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గురుస్వామి, లక్ష్మణ్‌గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, కృష్ణ గురుస్వామి, పరమేశ్వర స్వామి, సుధాకర్, శ్రీనివాస్ యాదవ్, మహేష్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మోడల్ స్కూల్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి అనిత...

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి అనిత...



దేవరకొండ టౌన్ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...: జిల్లా న్యాయ సేవా అధికారం సంస్థ వారి ఆదేశాల మేరకు, దేవరకొండ మండల లీగల్ సెల్ చైర్మన్  సారథ్యంలో దేవరకొండ మండలంలో ఆకస్మికంగా మోడల్ స్కూల్ హాస్టల్ ను సందర్శించడం జరిగింది.హాస్టల్ సందర్శించిన దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి  అనిత , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి  రవీందర్  మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హరీష్ బాబు , హాస్టల్ ఉన్న వంటగాదిని, స్టోర్ రూమ్ ను పూర్తిగా పరిశీలన చేసి, అనంతరం భోజన ఏర్పాట్లను రుచి చూసి వంట వండే వారికీ తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. నాణ్యనైనా ఆహారం అందించాలని,రూమ్స్ క్లిన్ గా ఉంచుకోవాలని, హాస్టల్లో సరైన వసతులను మెరుగు పరుచుకోవాలని, రూమ్ లల్లో లైట్ల సంఖ్యను పెంచాలని,త్రాగు నీరు,వాటర్ ఫెసిలిటి పెంచాలని,అనంతరం హాస్టల్ మొత్తం కలియతిరిగి విద్యార్థులకు, అక్కడ ఉన్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది....

## మతిస్థిమితం సరిగ్గా లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ హెూంగార్డు రవికుమార్



గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి పి.వి.నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వేపై తిరుగుతున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తిని రాజేంద్రనగర్ ట్రాఫిక్ హెూంగార్డు రవికుమార్ కాపాడారు. వివరాల ప్రకారం పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపైకి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెూంగార్డు రవికుమార్‌కు ఓ వ్యక్తి అటుగా నడుచుకుంటూ వెళు తున్నట్లు గుర్తించాడు. వెంటనే అతడి వద్దకు వెళ్లి వివరాలు సేకరించడంతో మతిస్థిమితం సరిగ్గా లేదని గుర్తించాడు. వెంటనే ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ఆరా తీయగా మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం చపాల్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు. వెంటనే శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారికి అప్పగించారు. ఈ సందర్భంగా వారు హెూంగార్డు రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం





గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈవో  కె.శంకర్ రాథోడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మసైర్యంతో ముందుకు సాగాలన్నారు. అందరితో సమానంగా రాణించాలని సూచించారు. దివ్యాంగుల పట్ల విచక్షణ చూపకుండా వారికి చేయూతనిచ్చి ఆసరగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశబ్బూల ప్రిన్సిపల్ సుగుణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాదగిరి, సీతయ్య, హనుమంతురావు, బాబురావు, లక్ష్మి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడాన్స్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న స్టాంగ్ రూమ్‌లోని ఈవీఎం గోడాన్స్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. స్టాంగ్ రూమ్‌లో ఉన్న ఈవీఎంలను వివిధ పార్టీల నాయకులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్, బి%-%బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాలిద్, బీఆర్ఎస్ నాయకులు నవీన్, ప్రీతం, సిపిఐ నాయకులు రియాజ్ తదితరులున్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి..!

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం



కేశంపేట,( క్రైమ్ మిర్రర్):కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చెయ్యాలని  కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, ఉపాధ్యక్షుడు రాఘవేందర్, అమీర్, శ్రీధర్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తెచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు భాస్కర్ గౌడ్, కరుణాకర్,మండల నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రావుల పెంటయ్య,రాజేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి,పర్వతాలు, రాములు, భీమయ్య, నాగేశ్వర్, గిరి,రాజేష్,నవీన్, శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు...

## రాంబల్ నాయక్ కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం మానుకో

### గిరిజనులకు నీవు ఒరగబెట్టిందేమీ లేదు.

### కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు రూప్లా నాయక్



కేశంపేట,( క్రైమ్ మిర్రర్): లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడి ముసుగులో రాంబల్ నాయక్ సొంత ఎజెండాతో, బిఆర్ఎస్ పార్టీకి తొత్తుగా కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం మానుకోవాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు రూప్లా నాయక్ గురువారం ఒక ప్రకటనలో హితవు పలికారు. బి.ఆర్.ఎస్ పార్టీలో గత పది సంవత్సరాలు వివిధ పదవులు అనుభవించిన రాంబాల్ నాయక్ గిరిజనులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు.గతంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు లంబాడీలకు ఎలాంటి సహాయం చేయని మీరు ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలకే ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయన్నారు.మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్లకు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ,క్వింటాల్ సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్,మరికొన్ని రోజులలో ఫ్యామిలీ కార్డు ఇలా అనేక పథకాలు ప్రజలకు అందజేస్తుందని తెలిపారు.

# ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి......

## సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి....

## ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ కి వినతి పత్రం అందించిన సిఐటియు....



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 05 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి, మమత, బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## మాధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నగేష్ నాయక్ నియామకం....



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : మాధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన సందర్భంగా నగేష్ నాయక్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు ని మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

## మణికొండలో మాల ధరించిన స్వాముల ఇరుమడి పూజ





**గండిపేట్(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి నామస్మరణతో మణికొండ మారుమోగింది. అయ్యప్ప భక్త బృందం రాజేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వామి వారి మండల దీక్షను సంపూర్ణం గావించి ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిదిలో ఐక్యతకు మారు పేరుగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి భజన స్తోత్రాలతో కూడిన ఇరుముడి కార్యక్రమం జరుపుకున్నారు. మర్రిచెట్టు కూడలి బస్‌స్టాప్ వెనుక గల అయ్యప్ప స్వామి సన్నిదిలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. మాల ధరించిన 40 మంది స్వాములకు ఇరుముడి ధారణ చేసి అయ్యప్ప స్వాములను ఘనంగా సత్కరించి వారి ఆశీఆర్వాదాలు తీసుకోని శబరియాత్రకు పంపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్, అందె లక్ష్మణరావు, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరిఫ్, బాలాజీ, భరత్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన అంటె

### మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమేనా ప్రజా పాలనా అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగ ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కెసిఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. హరీష్ రావు తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనె విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైపల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని, ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు. ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమాలు...



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లోని శిల్పరామం దగ్గర గల మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ , తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి , డీసీ మోహన్ రెడ్డి , డీసీ ముకుంద రెడ్డి , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ల తో కలిసి ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని , దేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగినది. ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలి ని తీర్చిద్దిద్దడం జరిగినది, చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన ఏర్పాట్లు చేయడం జరిగినది, పిల్లలు, వృధ్ధులు ,ప్రజలు కాసేపు సేద తీరడానికి అనువుగా , కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగినది అని , నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని పీఏసీచైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సమ్మారెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ రావు, శ్రీను,పింటు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు కాంగ్రెస్‌తో సంక్షేమం- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు మెరుగ్గా అందుతున్నాయని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగడంగా 18వ డివిజన్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి కాలనీ, జాహ్నవి ఎంక్లేవ్‌లలో పార్కుల స్థలాలు, కమ్యూనిటీ హాల్ స్థలాలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తచెదారాలు, వ్యర్థాలు, మట్టికుప్పలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జేసీబీల సహాయంతో వీటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శరత్‌చంద్ర, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో 68వ వర్ధంతి కార్యక్రమం

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహం వద్ద నివాళు అర్పిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్క అంబేద్కర్ వాదులు, సర్కిల్‌లోని వివిధ కుల సంఘాలు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హజరు కావాలని కోరారు.




## ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేపడుతున్నాం: రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇంటింటి సమగ్ర సర్వేలో వచ్చిన వివరాలను కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. కాటేదాన్‌లోని స్పోర్ట్స్ కంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న ఈ డేటా ఎంట్రీని గురువారం ఆయన అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. సక్రమంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వేగవంతంగా డేటా ఎంట్రీ చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# మోమిన్ పేట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా...!

## పంచాయతీరాజ్,ఆర్అండ్ బి, ఫార్మేషన్ రోడ్ల నిర్మాణాలకు 266 కోట్లు మంజూరు...!

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన..!

### వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ..!





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పట్టణాలు, పల్లెలు అనే వ్యత్యాసం లేకుండా జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమానికి శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్తు ఉపకేంద్రం,అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించి, మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేసి చంద్రాయన్ పల్లి అంగన్వాడి,పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేసి,మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టిలు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు.266 కోట్ల నిధులతో పంచాయతీరాజ్,ఆర్అండ్ బి,పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి,ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి,ఎంపీడీవో,తహసీల్దార్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

### రెండవసారి జిల్లా అధ్యక్షునిగా మూతీఉల్లా ఖాన్

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నికను మంచిర్యాల జిల్లా కేంద్రంలో బై పాస్ రోడ్ లో గల రిటైడ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా స్టేట్ కో ఆర్డినేటర్స్ ఎం.డి అఫ్జల్ ఓద్దీన్, షేక్ రాజా సాహెబ్ వ్యవహరిస్తూ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మూతీఉల్లా ఖాన్ ,ప్రధాన కార్యదర్శి గా ఎం. డి యూసుఫ్, కోశాధికారి గా ఎం. ఏ సైతాజ్, అసోసియేట్ అధ్యక్షుడు గా, ఎస్.డి జామీరొద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షర్ఫోద్దీన్, వైస్ ప్రెసిడెంట్ గా అబూబాకర్ సిద్దిక్యూ,ఎస్ కె మొయిజ్, ఎం డి ఇబ్రహీం ఉద్దీన్, జాయింట్ సెక్రటరీ గా సైబజ్ ఖాన్ ఎం ఏ తాజోద్దీన్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా జాహిద్ అహ్మద్,ఏజస్ అలీ, ఎం ఏ గఫూర్, పబ్లిసిటీ, ఐ టి సెక్రెటరీ గా ఎం డి సాది క్యూ,ఈ సి మెంబర్లుగా అబ్దుల్ మొయిజ్,ఎం డి. రాఫీయూద్దీన్, ఎస్ కె వాజీద్,ఎన్నికైనారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు మూతీ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మైనార్టీ ఉద్యోగలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉంటున్నాని అలాగే ఈ ఎన్నికలో కూడా నన్నే జిల్లా అధ్యక్షులు గా మరొక సారి ఎన్నుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీ కి,జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు



## ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలి

### రైతుకు తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 05 (క్రైమ్ మిర్రర్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల పర్యటనలో భాగంగా ఒక రైతు తన పంట పొలంలో అహర్నిశలు కష్టపడి ధాన్యాన్ని పండించి ఆ ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోస్తూ ఉండగా ఎమ్మెల్యే పాయం ఆ రైతు దగ్గరికి వెళ్లి రైతుతో మాట్లాడి కష్టసుఖాలను తెలుసుకుని పండించినటువంటి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని మధ్య వ్యక్తులను నమ్ముకుని మోసపోకూడదని రాష్ట్ర ప్రభుత్వం కింటా సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందజేస్తురని రైతుకు తెలియజేశారు.

## మహేష్ యాదవ్ కుమార్తె వివాహానికి డాక్టర్, కొమ్ము అశోక్ యాదవ్



**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ లోని కొంపల్లి సిరి కన్వెన్షన్ హాల్లో మాజీ పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తమ్ముడు మహేష్ యాదవ్ కుమార్తె వివాహనికి తలసాని సాయి కిరణ్ యాదవ్ నవీన్ యాదవులు హాజరైన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ , రాష్ట్ర సలహాదారు బేరి రామచందర్ యాదవ్ గొర్రె కాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిర్రబోయిన శ్రీహరి యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ అందేల కుమార్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ రాజేష్ యాదవ్ హాజరై వధూవరులని ఆశీర్వదించారు,

## ఘనంగా అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**కోదాడ నవంబర్ 5 క్రైమ్ మిర్రర్ :** అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు . పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్‌కు మరోసారి అజారుద్దీన్ నాయకత్వం

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్:**



మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 5, 2024న విడుదలయ్యాయి. ఈ ఎన్నికల్లో షేక్ అజారుద్దీన్ 1,743 ఓట్ల మెజారిటీతో మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తన విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్న అజారుద్దీన్, ఈ గెలుపు వెనుక పార్టీ నాయకుల సహకారం, కార్యకర్తల త్యాగాలను కొనియాడారు.గెలుపు సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ..తన విజయానికి తోడ్పడిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన యూత్ కాంగ్రెస్ సభ్యులు, తన సన్నిహితులు, ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పిన ఆయన, తాజా ఎన్నికల్లో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల, పట్టణ అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిబద్ధంగా పనిచేస్తానని వెల్లడించారు.”యువత సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను. నియోజకవర్గ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తాం,” అని అజారుద్దీన్ హామీ ఇచ్చారు.ఈ విజయంతో మిర్యాలగూడ యువజన కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం చేకూరిందని కార్యకర్తలు తెలిపారు.

## సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలి

### వక్ఫ్ బోర్డు సిఇఓ కు ముసల్లియానే మస్జిద్ వినతి



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** రాష్ట్ర వక్ఫ్ బోర్డు పరిధిలోని మిర్యాలగూడ మస్జిదే సరాయి మీరాలం కమిటి ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ ముసల్లియానే(నమాజ్ కు వచ్చే వారు) మస్జిదే సరాయి మీరాలం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లాఖాన్ కార్యాలయంలో కలిసి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా మసీదు సభ్యులు ఏంఏ.నాహీద్, సమీఖాద్రి,జర్నలిస్ట్ ఖాజా హామిదొద్దీన్, జహంగీర్ ముజీబ్, మోయిజ్, ఖమర్ లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ బోర్డు పరిదిలోని పురాతన మస్జిదే సరాయి మీరాలం (పెద్దమస్జిద్) కమిటీ కార్యవర్గం గడువు నవంబర్ 16న ముగిసిందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మస్జిద్ కమిటి ఎన్నికలు జరగలేదని, ఒకే వ్యక్తి అతనికి సంబంధించిన మద్దతుదారుల నిర్వహణలో చాలా లోపాలున్నాయన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆస్తులున్నప్పటికీ వాటికి గుర్తింపు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక చొరవ రవ తీసుకొని ప్రజాసామబద్ధంగా మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే కొత్త కమిటిని నియమించాలని సీఈఓ కు వివరించామని వారు తెలిపారు.

## పుష్ప 2 ప్రీమియర్ షోలో తొక్కిసలాట లో మృతి చెందిన కుటుంబాన్ని హీరో అల్లు అర్జున్ ఆదుకోవాలి

**నవంబర్ 5 క్రైమ్ మిర్రర్ :** ఓయూ జేఏసీ, టీజీ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్..

కోదాడ తెలంగాణ టైమ్స్ –: హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ సంధ్య థియేటర్లోనే రాత్రి 9:30 గంటల సమయంలో పుష్ప 2 ప్రీమియర్ షోలో పాల్గొనటానికి వచ్చిన అల్లు అర్జున్ సందర్భంగా తొక్కిసలాటలో ఒకరు మృతి చెందడంతో పాటు ఇద్దరికి గాయాలైనయని ఓయూ జెఎసి టిజి జేఏసీ చైర్మన్ అఖిల్ అన్నారు. మృతి చెందిన కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియాతో పాటు ఇద్దరు గాయపడిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా డిమాండ్ చేశారు. ఎక్స్రేషియా ప్రకటించిన యెడల హీరో అల్లు అర్జున్ గీతా మూవీ ఆర్ట్స్ ఆఫీసును, ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు.






# జీడీపీ మందగమనం

దేశ ఆర్థిక వ్యవస్థ ఇటీవలి కాలంలో అంచనాలను మించలేకపోతుంది. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో దేశార్థికం భారతీయ రిజర్వు బ్యాంకు ఆశించిన ఆశించినంత వృద్ధి రేటు సాధించలేకపోయింది. 7 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేస్తే ఈసారి కనిష్ఠంగా 5.4 శాతం వృద్ధి కనబరిచింది. గడిచిన త్రైమాసికంలో అదే తంతు కొనసాగింది. ఏప్రిల్-జూన్ కాలంలో అంచనా వేసిన 7.1 శాతం వృద్ధిని చేరుకోలేక 6.7 శాతంతో సరిపెట్టుకుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఆశించినంత పెరగదని రిజర్వు బ్యాంకు ముందుగానే అంచనా వేసింది. అందుకు విభిన్న అంశాలు కారణమని ఆర్‌బీఐ విశ్లేషించింది. ఎన్నికల వల్ల వివిధ పథకాలు, ప్రాజెక్టులపై ప్రభుత్వ వ్యయం తగ్గడం, వ్యవసాయ, సేవా రంగాల్లో క్షీణత జీడీపీ వృద్ధికి నిరోధంగా నిలిచాయి. రెండో త్రైమాసికంలోనూ ఆర్థిక వృద్ధిని వెనక్కు లాగిన కొన్ని అంశాలను ఆర్‌బీఐ వెల్లడించింది.




# భారత్‌లో 5జీ జోరు..

## 6జీ సేవల ప్రారంభం అప్పుడే..

టెలికం రంగంలో భారత్‌లో 5జీ కొత్త పుంతలు తొక్కుతోంది. 2030 నాటికి 5జీ చందాదార్ల సంఖ్య మూడురెట్లు దూసుకెళ్లి 97 కోట్లకు చేరుతుందని నెట్‌వర్కింగ్, టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం ఎరిక్సన్ రూపొందించిన కంజ్యూమర్‌ల్యాబ్ రిసర్చ్ నివేదిక వెల్లడించింది. ఆ సమయానికి మొత్తం మొబైల్ కస్టమర్లలో 5జీ యూజర్ల వాటా ఏకంగా 74 శాతానికి ఎగబాకుతుందని తెలిపింది.ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్ ప్రకారం 2024 చివరి నాటికి భారత్‌లో 5జీ సబ్‌స్క్రిప్షన్‌లు 27 కోట్లు నమోదు కావొచ్చని అంచనా. ఇది దేశంలోని మొత్తం మొబైల్ కస్టమర్లలో 23 శాతం. ఇక అంతర్జాతీయంగా 5జీ చందాదార్ల సంఖ్య ఈ ఏడాది చివరికల్లా దాదాపు 230 కోట్లుగా ఉంటుంది. ఇది మొత్తం గ్లోబల్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్లలో 25 శాతానికి సమానం. అలాగే 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 630 కోట్ల మంది 5జీ మొబైల్ సేవలను వినియోగిస్తారని నివేదిక అంచనా వేస్తోంది. 5జీ వినియోగదార్ల సంఖ్య 2027లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 4జీ సబ్‌స్క్రిప్షన్లను అధిగమిస్తాయని అంచనా. మొదటిసారిగా 6జీ సేవలు 2030లో ప్రారంభం కావొచ్చు. భారత్‌లోని స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు మెరుగైన పనితీరు కోసం వీడియో కాలింగ్, స్ట్రీమింగ్, ఆన్‌లైన్ చెల్లింపులకు అదనంగా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. 5జీ వినియోగదార్లలో ఆరుగురిలో ఒకరు తమ ప్రస్తుత నెలవారీ మొబైల్ ఖర్చులో 20 శాతం ఎక్కువ చెల్లించడానికి రెడీగా ఉన్నారని ఎరిక్సన్ ఆగ్నేయాసియా, భారత్ నెట్‌వర్క్ సొల్యూషన్స్ హెడ్ ఉమాంగ్ జిందాల్ తెలిపారు.జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ) అప్లికేషన్లు 5జీ పనితీరును నడిపించే కీలక సాధనాలుగా ఉద్భవించాయి. జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ యూజర్ల సంఖ్య వచ్చే ఐదేళ్లలో పెరుగుతుంది. భారత్‌లోని 5జీ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లలో 67 శాతం మంది వచ్చే ఐదేళ్లలో ప్రతీ వారం జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగిస్తారని నివేదిక వివరించింది.

టెలికం రంగంలో భారత్‌లో 5జీ కొత్త పుంతలు తొక్కుతోంది. 2030 నాటికి 5జీ చందాదార్ల సంఖ్య మూడురెట్లు దూసుకెళ్లి 97 కోట్లకు చేరుతుందని నెట్‌వర్కింగ్, టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం ఎరిక్సన్ రూపొందించిన కంజ్యూమర్‌ల్యాబ్ రిసర్చ్ నివేదిక వెల్లడించింది. ఆ సమయానికి మొత్తం మొబైల్ కస్టమర్లలో 5జీ యూజర్ల వాటా ఏకంగా 74 శాతానికి ఎగబాకుతుందని తెలిపింది. ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్ ప్రకారం 2024 చివరి నాటికి భారత్‌లో 5జీ సబ్‌స్క్రిప్షన్‌లు 27 కోట్లు నమోదు కావొచ్చని అంచనా. ఇది దేశంలోని మొత్తం మొబైల్ కస్టమర్లలో 23 శాతం. ఇక అంతర్జాతీయంగా 5జీ చందాదార్ల సంఖ్య ఈ ఏడాది చివరికల్లా దాదాపు 230 కోట్లుగా ఉంటుంది. ఇది మొత్తం గ్లోబల్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్లలో 25 శాతానికి సమానం. అలాగే 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 630 కోట్ల మంది 5జీ మొబైల్ సేవలను వినియోగిస్తారని నివేదిక అంచనా వేస్తోంది.

**2027 నాటికి 4జీని దాటి..**

5జీ వినియోగదార్ల సంఖ్య 2027లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 4జీ సబ్‌స్క్రిప్షన్లను అధిగమిస్తాయని అంచనా. మొదటిసారిగా 6జీ సేవలు 2030లో ప్రారంభం కావొచ్చు. భారత్‌లోని స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు మెరుగైన పనితీరు కోసం వీడియో కాలింగ్, స్ట్రీమింగ్, ఆన్‌లైన్ చెల్లింపులకు అదనంగా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. 5జీ వినియోగదార్లలో ఆరుగురిలో ఒకరు తమ ప్రస్తుత నెలవారీ మొబైల్ ఖర్చులో 20 శాతం ఎక్కువ చెల్లించడానికి రెడీగా ఉన్నారని ఎరిక్సన్ ఆగ్నేయాసియా, భారత్ నెట్‌వర్క్ సొల్యూషన్స్ హెడ్ ఉమాంగ్ జిందాల్ తెలిపారు. జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ) అప్లికేషన్లు 5జీ పనితీరును నడిపించే కీలక సాధనాలుగా ఉద్భవించాయి. జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ యూజర్ల సంఖ్య వచ్చే ఐదేళ్లలో పెరుగుతుంది. భారత్‌లోని 5జీ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లలో 67 శాతం మంది వచ్చే ఐదేళ్లలో ప్రతీ వారం జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగిస్తారని నివేదిక వివరించింది.



# ఆరోగ్య బీమా..
# పాలసీ సంస్థ మారుతున్నారా?

మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలి వల్ల ఆరోగ్య పరిస్థితి దిగజారిపోతోంది. ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. దాంతో చాలా మంది ఆరోగ్య బీమాను ఎంచుకుంటున్నారు. అయితే ఎప్పుడో తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీ ప్రస్తుతం మారుతున్న విధానాలకు అనుగుణంగా లేకపోవచ్చు. మార్కెట్‌లో పోటీ నెలకొని ఇతర కంపెనీలు తక్కువ ప్రీమియంతో మరింత మెరుగైనా సదుపాయాలుండే పాలసీని అందిస్తుండవచ్చు. అలాంటి సందర్భంలో పాలసీను రద్దు చేసుకోకుండా 'పోర్టబిలిటీ' సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. దీనివల్ల పాలసీను వేరే కంపెనీకి మార్చుకోవచ్చు. దానికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం.ఇన్సూరెన్స్ కంపెనీల మధ్య పోటీని పెంచడానికి, పాలసీదారులకు మెరుగైన సేవలను అందించడానికి భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) 'పోర్టబిలిటీ' సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే వెయిటింగ్ పీరియడ్‌ను పరిగణనలోకి తీసుకుని ఆరోగ్య బీమా పాలసీని ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మార్చుకోవచ్చు. ప్రస్తుత పాలసీ నిబంధనలు, షరతులు మీ అంచనాలకు అనుగుణంగా లేనప్పుడు పోర్ట్‌కు ప్రయత్నించాలి. పాలసీ చెల్లించే విలువ తక్కువగా ఉంటూ, ప్రీమియం అధికంగా ఉన్నప్పుడు పోర్ట్‌ను పరిశీలించవచ్చు. అయితే అందులో అధిక క్లెయిమ్ ఇచ్చే సంస్థలను ఎంచుకుంటే ఉత్తమం.స్థానిక ఆసుపత్రులు బీమా సంస్థ నెట్‌వర్క్ కవరేజ్ జాబితాలో లేనప్పుడు ఈ విధానాన్ని పరిశీలించాలి.ప్రస్తుతం పాలసీ ఉన్న బీమా సంస్థను మార్చుకోవాలని నిర్ణయించుకుంటే పాలసీ రెన్యువల్ చేయడానికి 45 రోజుల ముందే అవసరమైన చర్యలు ప్రారంభించాలి. ప్రస్తుతం చాలా సంస్థలు రెన్యువల్‌కు ఒక రోజు ముందు, పాలసీ గడువు ముగిసిన 15-30 రోజుల వరకూ పోర్ట్ చేసుకునేందుకు అనుమతిస్తున్నాయి. పోర్ట్ చేయాలని నిర్ణయించుకున్నప్పుడు వీలైనంత తొందరగా ఆ ప్రక్రియను పూర్తి చేయడమే మేలు.తీరా పాలసీ పునరుద్ధరణ గడువు ముగిసిన తర్వాత కొత్త సంస్థ పాలసీని ఇవ్వలేమంటే ఇబ్బందులు ఎదురవుతాయి.

**గమనించాల్సినవి..**

పాలసీని పోర్ట్ పెట్టాలనుకున్నప్పుడు ప్రధానంగా బీమా మొత్తంపై సరైన అవగాహన కలిగి ఉండాలి. ఉదాహరణకు మీకు ఒక బీమా సంస్థలో రూ.5లక్షల పాలసీ ఉందనుకుందాం. బోనస్‌తో కలిపి ఈ మొత్తం రూ.7.50లక్షలు అయ్యింది. కొత్త బీమా సంస్థకు మారి, రూ.10 లక్షల పాలసీ తీసుకున్నారనుకుందాం. అప్పుడు కొత్త సంస్థ రూ.7.5 లక్షల వరకే పాత పాలసీగా భావిస్తుంది. మిగతా రూ.2.5 లక్షలను కొత్త పాలసీగానే పరిగణిస్తుంది. ఈ మొత్తానికి సంస్థ నిబంధనల మేరకు వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. దీనికి ఇతర షరతులూ వర్తిస్తాయి.

# ఈపీఎఫ్ఓ క్లెయిమ్ తిరస్కరించారా?




ఉద్యోగ భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్ఓ) క్లెయిమ్‌లు గత కొంతకాలంగా ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఈపీఎఫ్ఓ వార్షిక నివేదిక ప్రకారం 2023లో దాదాపు ఆరు కోట్ల ఉపసంహరణ దరఖాస్తులు నమోదైతే అందులో సుమారు 27 శాతం తిరస్కరణకు గురయ్యాయి. అయితే క్లెయిమ్ రెజెక్ట్ అయ్యేందుకు చాలా కారణాలున్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు.వ్యక్తిగత వివరాలు సరిగా లేకపోవడం: క్లెయిమ్ ఫారం, ఈపీఎఫ్ఓ రికార్డుల్లో ఉద్యోగి పేరు, పుట్టిన తేదీ, ఇతర వ్యక్తిగత సమాచారంలో తేడా ఉండడం వల్ల క్లెయిమ్ తిరస్కరించబడుతుంది.కేవైసీ పూర్తి చేయకపోవడం: ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వెరిఫికేషన్ వంటి వాటిలో కేవైసీని అప్‌డేట్ చేయాలి. లేదంటే క్లెయిమ్ నిలిపేసే అవకాశం ఉంటుంది.తప్పుడు బ్యాంకు వివరాలు: బ్యాంకు ఖాతా నంబర్ లేదా ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లో తప్పుల వల్ల క్లెయిమ్‌ను తిరస్కరించవచ్చు.యూఏఎన్: ఇన్ యాక్టివ్ యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్)తో క్లెయిమ్ నమోదు చేస్తే రెజెక్ట్ అవుతుంది.తగినంత బ్యాలెన్స్ లేకపోవడం: క్లెయిమ్ చేసిన మొత్తాన్ని కవర్ చేయడానికి ఈపీఎఫ్ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోతే క్లెయిమ్ ఇవ్వరు.పెండింగ్ బకాయిలు: ఈపీఎఫ్ఓకు చెల్లించాల్సిన బకాయిలు క్లియర్ అయ్యే వరకు క్లెయిమ్ అందించరు. కొన్నిసార్లు యాజమాన్యం చెల్లించాల్సిన ఈపీఎఫ్ఓ కాంట్రిబ్యూషన్‌ను జమ చేయడం ఆలస్య అవుతుంది. అలాంటి సందర్భాల్లో క్లెయిమ్ రాదు.కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, నిబంధనల ప్రకారం సర్వీసు లేకుండానే దరఖాస్తు చేస్తుండడం వంటి కారణాల వల్ల క్లెయిమ్ తిరస్కరించే అవకాశం ఉంది.

# వెండి మిలమిల..

## ఒకేరోజు రూ.5,200 జంప్.. కేజీ ధర రూ.95,800కు అప్

## రూ.650 ఎగసి రూ.78,800కు చేరిన బంగారం



న్యూఢిల్లీ: వెండి కేజీ ధర న్యూఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో ఒకేరోజు రూ.5,200 పెరిగి రూ.95,800కు చేరింది. వెండి ధర ఒకేరోజు ఈ స్థాయిలో ఎగియడం ఒక రికార్డు. తద్వారా ఈ మెటల్ ధర రెండు వారాల తర్వాత తిరిగి రూ.95,000పైకి చేరింది. కాగా, ఇంతక్రితం అక్టోబర్ 21న వెండి ధర ఒకేరోజు రూ.5,000 పెరగడం ఒక రికార్డు. అంతర్జాతీయంగా భౌగోళిక ఉద్రిక్తతలు, స్థానిక ఆభరణ వర్తకుల నుంచి డిమాండ్ దీనికి కారణం.

**రెండు రోజుల తర్వాత పసిడి**

ఇక గడచిన రెండు రోజుల్లో రూ.2,250 పడిపోయిన బంగారం ధర తిరిగి పుంజుకుంది. 99.9 ప్యూరిటీ పసిడి ధర రూ.650 ఎగసి రూ.78,800కు చేరినట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 99.5 శాతం స్వచ్ఛత ధర రూ.950 ఎగసి రూ.78,700కు ఎగసింది. డాలర్ విలువలో ఒడిదుడుకులు తాజా పసిడి పరుగుకు కారణం. అబాన్స్ హెూల్డింగ్స్ సీఈఓ చింతన్ మెహతా పసిడి భవిష్యత్ ధరలపై మాట్లాడుతూ, బులియన్ ధరలకు మరింత దిశానిర్దేశం చేసే రష్యా%-%ఉక్రెయిన్ వివాదం, పరిణామాలను మార్కెట్లు నిశితంగా గమనిస్తాయని అన్నారు.

**ఫ్యూచర్స్‌లో పరుగు..**

అంతర్జాతీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో చురుగ్గా ట్రేడవుతున్న ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఔన్స్ (31.1గ్రాములు) ధర ఒక దశలో 1% పెగా (32 డాలర్లు) పెరిగి 2,679 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక్కడ ఇటీవలే పసిడి 52 వారాల గరిష్టం 2,826 డాలర్లను తాకింది. ఆ తర్వాత లాభాల స్వీకరణ, ట్రంప్ గెలుపు, డాలర్ స్థిరత్వం వంటి పరిణామాలతో ఎల్లో మెటల్ కొంత వెనక్కు తగ్గింది. దేశీయ ఫ్యూచర్ మార్కెట్ ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల ధర దాదాపు రూ. 900 లాభంతో రూ. 76,870 వద్ద ట్రేడవుతోంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## ఎంపీ విజయసాయి రెడ్డిపై లుక్ ఔట్ నోటీస్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డిపై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హయంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం. దీనిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో విజయసాయిరెడ్డి, విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి.. ఈ ముగ్గురు కీలక నిందితులుగా ఉన్నారు. కేవీ రావు స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేస్తున్నారు. విక్రాంత్ రెడ్డిపై ఇప్పటికే సీఐడీ గురిపెట్టింది. కేవీ రావుతోపాటు మరికొందరి స్టేట్‌మెంట్లు కూడా రికార్డు చేయాలని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. అధికారులు కేసు రిజిష్టర్ చేసిన వెంటనే లుకౌట్ నోటీసులుజారీ చేశారు. ఈ ముగ్గురు విదేశాలకు పారిపోకుండా దేశంలో ఉన్న అన్ని విమానాశ్రయాలకు ఎల్వోసీలు పంపినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. వారిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

### 11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు

**రాంచి, (క్రైమ్ మిర్రర్):** జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

## షిండే శఖం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

### సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు

**ముంబై,(క్రైమ్ మిర్రర్):** ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు.



'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

## ఢిల్లీలో కొంత మెరుగు

### పెరుగుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకలపై ప్రభుత్వం సీరియస్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కృష్ణా జిల్లాలో రైతు భరోసా కేంద్రాల్లో అవకతవకలపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటనలో ఇద్దరు అధికారులు కస్టోడియల్ ఆఫీసర్, టీఎలను సస్పెండ్ చేసింది. లారీల్లో ఎక్కువ బస్తాలు ధాన్యం లోడ్ చేస్తూ..., రికార్డులలో మాత్రం తక్కువ చూపిస్తున్న వైనంపై బుధవారం మీడియా ప్రతినిధులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఈ అవకతవకల ఘటనపై ఆధారాలను స్వయంగా పరిశీలించారు. రైతుల నుంచి ఎక్కువ ధాన్యం సేకరించి..., రికార్డుల్లో మాత్రం తక్కువ చూపిస్తూ... అధికారులు - మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారంటూ రైతుల నుంచి ఆరోపణలు వచ్చాయి. రైతుల ఫిర్యాదులపై గత రాత్రి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని హెచ్చరించారు. రైతుల నుండి నిరంతరంగా ధాన్యం కొనుగోలు జరగాలని ఆదేశించారు. పౌరసరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా అవకతవకలు ఆధారాలను మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. శాఖపర చర్యలకు ఆదేశించారు. కస్టోడియల్ ఆఫీసర్, టీఎలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ప్రభుత్వ చర్యలతో అధికారుల్లో కదలిక వచ్చింది. ఫిర్యాదు చేసిన రైతులకు ఎమ్మార్వోల నుంచి ఫోన్లు వెళ్లాయి. వ్యక్తిగతంగా కలిసి సమస్య పరిష్కరించుకోవాలంటూ కొందరు రైతులకు ఎమ్మార్వో ఫోన్ చేశారు. కాగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ మన్‌జీర్ జిలానీ అమూన్ ఆదేశాల మేరకు అధికారులు



రైసు మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు, లీగల్ మెట్రాలజీ, పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన 5 ప్రత్యేక బృందాలు బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కృష్ణా జిల్లాలోని రైసు మిల్లుల్లో తనిఖీలు నిర్వహించాయి. ధాన్యం తూకాల్లో కోతలు విధిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖరీఫ్ ముగిసేవరకు ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని సివిల్ సప్లయిస్ అధికారులు తెలిపారు. కాగా 'దళారులకు ధాన్యాన్ని విక్రయించుకోవద్దు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోండి. మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది. 12 గంటల్లో ఖాతాల్లో నగదు జమ చేస్తుంది.' అని రైతులకు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు, ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన ఆయనకు మాజేరు వద్ద ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన, టీడీపీ నేతలు స్వాగతం పలికారు. చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల పరిధిలోని పాతమాజేరు, లంకపల్లి, లక్ష్మీపురం, మంగళాపురం అడ్డరోడ్డు, చల్లపల్లి-పెదకళ్లేపల్లి రోడ్డు, కాసానగర్, పెదప్రోలు ప్రాంతాల్లో హైవేపై దారి పొడవునా ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులున్న ప్రతిచోటా వాహనం దిగి సమస్యలు తెలుసుకున్నారు. వర్షానికి ధాన్యం తడవడం, కొద్దిమేర మొలకెత్తటం, తేమశాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టుకుంటున్నామని, తేమశాతం ఎక్కువగా ఉండటంతో మిల్లర్లు ధాన్యం తీసుకోవడం లేదని, తీసుకున్నా తక్కువ ధర ఇస్తున్నారని రైతులు మంత్రికి తెలిపారు. 1262, 1224 రకం ధాన్యం కొనుగోలు చేయటంలేదని ఫిర్యాదు చేశారు. ప్రతి గింజా ప్రభుత్వ మద్ధతు ధరకే కొనుగోలు చేస్తామని, దళారులను ప్రోత్సహించవద్దని, సమస్యలుంటే రైతుసేవా కేంద్రానికి వెళ్లాలని రైతులకు మంత్రి సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని సాయంత్రంలోగా కొనుగోలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తేమ 24శాతం వరకూ కొనుగోలు చేయాలని ఆదేశించామన్నారు. 1262 రకం కొనుగోలుపై ఇప్పటికే మాట్లాడామని, 1224 రకం కొనుగోలులోనూ ఇబ్బందులు లేకుండా చూస్తామని, రైతులు అధైర్యపడాల్సిన పనిలేదని ఆయన భరోసా ఇచ్చారు. మిల్లర్లు, అధికారులతో ఇబ్బందులుంటే ఆర్డీవో దృష్టికి తేవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని 104 ఉద్యోగులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

## రేషన్ అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దు

### పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు

### పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

### కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పీడీఎస్ బియ్యం అక్రమార్కులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులతో మంత్రి ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నాదెండ్ల కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రేషన్ బియ్యం విషయంలో అక్రమాలపై ఎట్టిపరిస్థితుల్లో వెనక్కి తగ్గొద్దని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై నేర తీవ్రతను బట్టి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 6(ఏ) కేసులు, సీజ్ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. అలాగే జిల్లాల్లో ధాన్యం సేకరణ, సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇక ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఎఫ్ఐఆర్ లో ఏ1గా జగన్ రెడ్డి ఉండాల్సింది

### కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయటపెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు. కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని

## కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణలో జగన్‌ను ఏ1గా చేర్చాలి

### ఆక్వాకల్చర్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి

**నెల్లూరు, (క్రైమ్ మిర్రర్):** కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణల కేసులో జగన్‌ఏ1గా ఎఫ్ఐఆర్‌లో సీఐడీ చేర్చాలని ఆక్వాకల్చర్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు పందుల గుంపు మాదిరి 8320 ఎకరాల కాకినాడ సెజ్ దోపిడీకి దిగారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. కత్తులు, గన్నులతో కేవీరావును అన్ని విధాలా బెదిరించి భయపెట్టి 4 వేల ఎకరాల భూమిని కేవలం 12 కోట్ల రూపాయల పేరుతో అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. భారతదేశంలో రూ.29 వేలకు ఎక్కడా దొరకని ఎకరా భూమి జగన్ వర్గీయులకు మాత్రమే కాకినాడ సెజ్‌లో ఎలా దొరుకుతుందని ఆయన ప్రశ్నించారు. డబ్బులు సంపాదించే కంపెనీని బెదిరించి గుంజుకోవటం వీరి నైజమని అన్నారు. ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది ఇచ్చిన నివేదిక ప్రకారం కాకినాడ సెజ్‌లో ఎకరా రేటు రూ. 50 లక్షల పైచిలుకు ఉందని ఆనం వెంకట రమణారెడ్డి అన్నారు. 2 వేల కోట్ల రూపాయల విలువైన కేవీరావు వాటా భూమిని రూ.12 కోట్లు ఇస్తామని చెప్పి కొట్టేశారన్నది సుస్పష్టమన్నారు. చెక్ రూపంలో ఇచ్చిన రూ. 12 కోట్లు కూడా 6 నెలల తర్వాత బ్యాంకులో జమ చేసుకోమనటాన్ని దోపిడీ అనాలా దొంగతనం అనాలా.. చెక్ రూపంలో ఇచ్చిన రూ. 12 కోట్లు 6 నెలల తర్వాత జమ కావటం సాధ్యమా.. అని ప్రశ్నించారు. జగన్ ప్రమేయం లేకుండా ఇది జరగని పని అని, కాకినాడ పోర్టు కైవసం కోసం భారీ మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లు ఆడిట్ చేసి వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కట్టాలని ఒత్తిడి తెచ్చారని, అలా కట్టని పక్షంలో పోర్టు స్వాధీనం చేయాలని బెదిరించి లొంగతీసుకోవటంతో పాటు



షిప్పింగ్ ఏజెంట్లను భయపెట్టారని, కేవీరావు వాటా అమ్మే వరకూ గొంతుమీద కత్తి పెట్టి మరీ బెదిరించారని ఆనం వెంకట రమణారెడ్డి దుయ్యబట్టారు.

కాగా వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డిపై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హయంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం. దీనిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో విజయసాయిరెడ్డి, విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి.. ఈ ముగ్గురు కీలక నిందితులుగా ఉన్నారు. కేవీ రావు స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేస్తున్నారు. విక్రాంత్ రెడ్డిపై ఇప్పటికే సీఐడీ గురిపెట్టింది. కేవీ రావుతోపాటు మరికొందరి స్టేట్‌మెంట్లు కూడా రికార్డు చేయాలని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. అధికారులు కేసు రిజిష్టర్ చేసిన వెంటనే లుకౌట్ నోటీసులుజారీ చేశారు. ఈ ముగ్గురు విదేశాలకు పారిపోకుండా దేశంలో ఉన్న అన్ని విమానాశ్రయాలకు ఎల్వోసీలు పంపినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. వారిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# రామ్‌చరణ్ సినిమాలో మీర్జాపూర్ మున్నాభయ్యా



గ్లోబర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్యా పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేందు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.



# వీరమల్లులో పవన్ బిజీబిజీ

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అది కూడా కాపీ కొట్టడమే!



ప్రస్తుతం ఎక్కడ విన్నా 'పుష్ప2' పాటలే వినిపిస్తున్నాయి. గురువారం విడుదలైన ఈ సినిమా విషయంలో దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవిశ్రీప్రసాద్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. 'క్రియేటివ్ ఫీల్డ్‌లో ఉండేవాళ్లకు ప్రతిభతో పాటు నిజాయితీ అవసరం. నీనుంచి వచ్చే ప్రొడక్ట్ నీదని గర్వంగా చెప్పుకునేలా ఉండాలి.'నువ్వు చేసిన పాట, ఫలానా మూవీలోని పాటను పోలి ఉంది' అని ఎవరైనా అంటే.. 'నేను స్ఫూర్తి పొందాను..' అని చెప్పడం ఇప్పుడు ఫ్యాషనైపోయింది. నాదృష్టిలో అది కూడా కాపీ కొట్టడమే. పక్కోళ్ల క్రెడిట్‌ని కొట్టేయడం క్రియేటివిటీ అనిపించుకోదు. నా కెరీర్ తొలినాళ్లలో కొందరు దర్శక, నిర్మాతలు కొన్ని సీడీలు నా ముందు పెట్టి 'ఇలాంటి పాటలు కావాలి' అని అడిగేవాళ్లు. 'నేను క్రియేట్ చేయడానికి ఉన్నా కానీ.. కాపీ కొట్టడానికి లేను..' అని వారికి నిర్మొహమాటంగా చెప్పేసేవాడ్ని. ఇప్పటికీ అదేమాటపై కట్టుబడి ఉన్నా. కళారంగంలో ఉన్నవాళ్లకు నైతిక విలువలు అవసరం. కానీ ప్రస్తుతం అవే చాలామందిలో లోపిస్తున్నాయి. సాటి కళాకారుల అవకాశాలను లాక్కోవడం, అందుకోసం ఎంతకైనా దిగజారడం ఇప్పుడు పరిపాటైపోయింది. అవకాశాలకోసం పనిచేయడం వేరు. ఇతరుల అవకాశాలను లాక్కోవడం కోసం పనిచేయడం వేరు. మొదటిది తప్పుకాదు. రెండోది సరైనది కాదు' అంటూ దేవిశ్రీప్రసాద్ చెప్పుకొచ్చారు.



# తెలుగులో 'డా..డా'

గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా' చిత్రం మంచి విజయం సాధించింది. కవిన్, అపర్ణదాస్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాను జేకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత నీరజ కోన తెలుగులో 'పా..పా' పేరుతో విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ప్రేక్షకుల ముందుకురానుంది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో రూపొందించిన ఈ సినిమా తమిళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిందని, ఫీల్‌గుడ్ ఎమోషన్‌గా డ్రామా మెప్పించిందని, తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అయ్యే కథ ఇదని నిర్మాత నీరజ కోన తెలిపారు. భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్‌శక్తి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెన్ మార్టిన్, దర్శకత్వం: గణేష్ కె బాబు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.